**కామెడీ కథ**

# బాబాయ్ ఆవులింత

**టైము ఒంటిగంట ౹ంది. ఆకలవుతోంది.**

**తొందరగా వెళ్ళకపోతే కాంటిన్ ౹ రష్ పెరిగిపోతుంది.**

**ఇంకా చూడాల్సిన నాలుగు ఫైల్స్ క౹ కట్టి లోపల పడేసి అల్మరా తాళం వేసి వెనక్కి చూద్దును కదా... మా బాబాయ్ ౹తిలో బాగ్‌తో.**

''ఏమిటి బాబాయ్.. ఎప్పుడు రాక?'' అడిగాను ఆనందంగా.

''నిన్న ప్రొద్దుటే గోదావరిలో దిగానురా. మా అత్తగారోళ్ళ తరపున ఏదో పనుండి వాళ్ళ చుట్టాలింటికి తార్నాక వెళ్ళాను. అది సరేగాని అందరూ కులాసానా'' అడిగాడు.

''అందరూ కులాసాయే. పనయిపోయిందా అక్కడ..''

''అయిపోయింది. లంచ్‌కి బయలుదేరుతున్నావా?''

''అవును బాబాయ్. పద భోంచేద్దాం'' అన్నాను.

''మీ కాంటిన్ తిండి నేను తినలేనుగాని, బయట ఎక్కడైనా భోజనం చేద్దాం... ఆ! నువ్వో ఆఫ్ డే సియల్ పడెయ్యాలిరా. పనుంది'' అంటూ ఓ అవులింత తీశాడు.

దాన్ని హోవులింత అనాలో, మరేమనాలో అర్థం కాలేదు. దాని తీవ్రతకు నేనో నాలుగు; నా ప్రక్కనే ఉన్న నా కొలీగ్ ఓ రెండు ఆవులింతలు వెంట వెంటనే తీసేశాము.

''ఏంటి బాబాయ్... ఏమిటి సంగతి'' అన్నాను అయోమయంగా.

అవన్నీ తరువాత మాట్లాడుకుందాంగాని, సెలవుకు ప్రాబ్లెం లేదుకదా?'' అన్నాడు.

''అబ్బే ఫర్వాలేదు''

''సరే అయితే, నేను బయట ఉంటాను. నువ్వొచ్చెయ్..'' అంటూ బాగ్ పుచ్చుకుని బయటకెళ్ళిపోయాడు.

గబగబా వైట్ పేపరొకటి తీసుకుని హాఫ్ డేకు సియల్ రాసి పడేసి పక్కకు చూద్దును గదా..నా కొలీగ్ కామేశ్వరరావు కుర్చీలో జారగిలబడి జోగుతున్నాడు.

ఎప్పుడూ ఆఫీసుల్లో పడుకునే వాళ్ళను అదే పనిగా తిట్టే కామేశ్వర్రావు ఇలాగయిపోయేడేం టబ్బా అనుకుంటూ తట్టి లేపాను.

''ఏంటి..నేనిప్పుడు పడుకున్నానా?'' అన్నాడు చుట్టూ చూసి ఆవులిస్తూ.

పడుకున్నావంటే ఏం గొడవొస్తుందో అనుకుని లీవ్ లెటర్‌ని చేతిలో పెట్టి ''ఊర్నుండి మా బాబాయ్ దిగాడు. ఏదో పనుందట. ఆఫీసరుకి చెప్పు..నే వెళ్తాను'' అన్నాను.

''ఆయన మీ బాబాయా..సరే'' అన్నాడు ౹టో చూస్తూ.

''ఇప్పుడు చెప్పు బాబాయ్. ఏమిటి ౹ంగతి'' అన్నాను బయటకొచ్చి.

''ఒరేయ్ ఆకలవుతోంది. ముందు మాంచి ౹ోటల్‌కి పోదాం పా'' అన్నాడు.

''ఈ పక్కనే మంచి హోటల్ ఉంది పద. ౹ది సరేగాని ఏంటి బాబాయ్... అసలు ౹ంగతి'' అన్నాను నడుస్తూ.

''ఒరేయ్. ఈమధ్య నాకో మాయదారి ౹బ్బొచ్చిందిరా. నెల నుండీ అదేంటో అంతుబ౹డం లేదు. నెలక్రితం పడుకుని రెండు రోజు౹యినా లేవలేదట. తరువాత లేచిందగ్గర్నుండీ ౹తి అయిదు నిమిషాలకోసారి ఠంచనుగా ఓ ౹వులింత వస్తోందిరా. మరి దీన్ని ఆవులింతల౹ట్బంటారా..ఏమో..తెలీటం లేదు. నా సంగ౹ా ఉన్నా..చుట్టు పక్కల వాళ్ళతో సమస్య ౹ంది.. మీ పిన్ని పోరయితే చెప్పక్కరలేదు.''

ఎప్పుడూ నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ౹డే మా బాబాయ్‌కి ఇదేం జబ్బో అర్థం ౹ేదు. నాకు నవ్వొస్తోందిగానీ బాబాయ్ ఫీల ౹ాడని బిగపట్టుకున్నాను.

''చాలా విచిత్రమే బాబాయ్. ఈ ౹ుష్యం పెరిగిపోవడం వల్లనో ౹ా..లోకంలో రకరకాల రోగాలు పెరిగిపో౹ాయి. మొన్న పేపర్లో చదివాను. ఒకాయనకి ౹ల్లనుండీ తుమ్ములేనట. ఎన్ని మందులు వాడినా తగ్గట్లేదట''

''అవున్రా..నేనూ విన్నాను''

''ఇంతకూ ఎందుకు బాబాయ్ సెలవు పెట్టించావు'' అన్నాను.

''ఈ రోగం గురించే. నిన్న తార్నాకలో మా వాళ్ళింట్లో చర్చ జరిగింది. అది అటూ ఇటూ పాకి ఎవరో ఓ డాక్టరుగారి ఎడ్రస్ ఇచ్చారు. అది పట్టుకు వచ్చా..'' అన్నాడు రుమాలు మూతికి అడ్డుపెట్టుకుని.

అన్నం తింటున్నానన్న మాటేగాని మనసు మాత్రం బాబాయ్ అబ్జర్వేషన్‌లోనే ఉంది.

భోంచేసి బయటపడ్డాం.

''బాబాయ్..ఎడ్రస్ తీయి'' అన్నాను.

''అదేరా..పంట్లాం చిరిగె ఊరుందట కదా..అక్కడ''

''పంట్లాం చిరిగె ఊరా..ఈ హైదరాబాద్‌లో ఉన్నట్లు లేదే'' అన్నాను.

కాగితం పైకి తీశాడు.

''అది పంట్లాంచిరిగె ఊరు కాదు బాబాయ్. పటాంచెరు..'' అన్నాను నవ్వుతూ.

''ఏదో లేరా..అక్కడికే పోవాలి''

దగ్గరే కావడంతో నడుచుకుంటూ లక్డీకాపూల్ బస్టాప్‌కి చేరుకున్నాము.

కాసేపటికి పటాంచెరు బస్సొచ్చింది.

బస్సు ముందు, వెనకాల విపరీతంగా వేలాడుతున్నారు జనం.

''ఎలా ఎక్కగలం రా..'' అన్నాడు బాబాయ్ కంగారు పడుతూ.

''కంగారుపడాల్సిన పనిలేదు. ఎలాగోలా జనాన్ని చీల్చుకుంటూ లోపల కెక్కేస్తే చాలు. లోపల సీట్లు దొరుకుతాయి'' అన్నాను.

అనుకున్నట్లే ఇద్దరికీ సీట్లు దొరికాయి. హాయిగా కూర్చున్నాము.

నాకంటే రెండు సీట్ల ముందు కూర్చున్న బాబాయ్ పక్కనున్నతనితో ఏదో గొడవ పడుతున్నాడు.

''ఏంటి బాబాయ్'' అడిగాను.

''ఇద్దరు కూర్చోవలసిన సీట్లో ఈయనే మొత్తం కూర్చుంటాడట. కొంచెం జరగవయ్యా అంటే చుప్ చాప్ బైటో అంటున్నాడు''

"పోన్లే బాబాయ్. వదిలేయి" అన్నాను.

"నేను వదిలేది లేదు" అన్నాడు.

ఏం కొంపలు మునిగాయో అనుకుని బెంగపెట్టుకుని కూర్చున్నాను. ఇంతలో ఎవరివో గురకలు వినబడుతున్నాయి. చూద్దును కదా..మా బాబాయ్ పక్కన కూర్చున్నతనివి.

పరిస్థితి అర్థమయింది.

బస్సు పటాంచెరు చేరింది.

మా బాబాయ్ పక్కనున్నతన్ని లేపాడు. 'పంట్లాం చిరిగె వచ్చింది' అంటూ.

అతను అయోమయంగా లేచి నుంచుని కిటికీల్లోంచి చూస్తూ..

''నేను కూకట్‌పల్లి దిగేదుండేది. పటాంచెరువెల్ల వచ్చినాది నిద్ర పోయినా..'' అంటూ భోరుమంటున్నాడు.

''వాడికి అలా జరగాల్సిందే లేకపోతే హిందీలో తిడతాడా'' అన్నాడు మా బాబాయ్.

''సరే బాబాయ్. పద ఎడ్రస్ కనుక్కుందాం'' అన్నాను.



డాక్టరు గురించి పది చోట్ల అడి  చివరకు ఎవరో చెప్పగా అలిసిపోయి ఒక పెం టింటిలోకి చేరాము.

'అతి నిద్ర-నిద్ర లేమి డాక్టరు  కా భజావో మైసారావు' అని బోర్డు కన డింది.

''అదేంటి బాబాయ్... ఆవులి తల డాక్టరని పేరు లేదే'' అన్నాను.

''ఏమోరా..ఈయన కూడా అ  చూస్తే డల్లే ఉంది''

కాంపౌండరు ఒక్కడే బల్లమీద  ర్చుని గోడ నానుకుని నిద్రపోతున్నాడు. అ  దు నిముషాలు లేపితేగాని లేవలేదు. లేచి  గా మీద విపరీతంగా విసుక్కున్నాడు.

''డాక్టరుగారు పదిమందికన్నా ఎక్కువ మందిని జూడరు. దస్ చిట్టీయా! దో భజ్‌కో హోగయా..చిట్టీ నహీ..అబ్ జావ్..కల్ ఆవో'' అన్నాడు.

''బాబాయ్ డాక్టరుగారికి చాలా డిమాండ్ ఉన్నట్లుంది'' అన్నాను.

''అవున్రా మరేం చేస్తాం. మనుషుల సంఖ్య ఎట్లా పెరుగుతోందో రోగాల సంఖ్య కూడా అలా పెరిగిపోతోంది. మెల్లిగా కాంపౌండరుని కాకాబట్టి చిట్టీ సంపాదించాలి'' అన్నాడు.

అనుకున్నట్టే మొత్తానికి కాంపౌండరు నుండి ఓ చిట్టీ సంపాదించాడు, వాడి చేతిలో యాభై పెట్టి.

## జి.యస్.వి.సత్యనారాయణ

''ఏంటి ప్రాబ్లెమ్'' అడిగాడు కాంపౌండరు.

''ఇంకా తెలీలేదా..నాకు ఆవులింతల జబ్బు. ప్రతి అయిదేసి నిముషాలకోసారి ఠంచనుగా ఓ ఆవులింత దానంతట అదే వచ్చేస్తోంది.''

కాంపౌండరు అయిదు నిముషాలు పడీ పడీ నవ్వి-

''డాక్టరుగారు ఇలాంటి కేసులు చాలా చూసిన్రు. మొన్న ఒకాయన వచ్చిండు. గాయనకు ఎడం కన్ను టపటపా కొట్టుకుంటోంది. ఆగడం లేదు. డాక్టరుగారు రెండు నెలల్లో బాగు చేసేశారు'' అన్నాడు.

''ఎడం కన్ను టపటపా ఆగిందా'' అడిగాన్నేను.

''లేదు. కుడికన్నుకి కూడా టపట వచ్చేలా చేశారు. ఇప్పుడు రెండు కళ్ళు మమ యిపోయాయి. టైము అయిదవుతో . డాక్ట రుగారు వచ్చేదుంది'' అన్నాడు కాంపౌ రు.

ఇంతలో...

''ఇంతేలే ఈ జీవితం. తిరిగే రంగు రాట్నం..బతుకే రంగుల రాట్నం'' అ టూ పాడుకుంటూ ఇద్దరు లోపలకొచ్చారు.

''కాంపౌండరుగారు మేమేమయినా ల్లర వాళ్ళకు వెయ్యాలా..'' అన్నాడు మా బాబాయ్ వాళ్ళను చూస్తూ.

కాంపౌండరు కిసుక్కున నవ్వి ''వా ద్దరూ పేషెంట్లు. అలా పాటలు పాడుతూ ఉ ుం టారు'' అన్నాడు.

వాళ్ళిద్దరి కళ్ళూ నూతిలో నీళ్ళల ోపలి కిపోయి సన్నగా పీలగా గట్టిగా ఊ అంటే భూమ్మీద పడిపోయేలా ఉన్నారు.

''ఏంటి వాళ్ళ సమస్య'' అడిగాడు ా బాబాయ్.

''వాళ్ళకు మాత్రలు పనిచేయడం ానే సాయి. వాళ్ళు నిద్రపోయి ఆర్నెల్లవుతో ెట. డాక్టరుగారు ట్రీట్‌మెంటు ఇస్తున్నారు' చెప్పాడు కాంపౌండరు మా వంక అదో చూసి.

''నిద్రపోయి ఆరు నెల్లా..'' అంట మా బాబాయ్ ఫెళ్ళుమని నవ్వి ''నన్ను తల ్కో మంటావా'' అన్నాడు.

అంతే.

అప్పటిదాకా మాతో బాగానే మాట్ల ిన కాంపౌండరు మా వంక అనుమానంగా చూస్తూ అలర్టయిపోయాడు సీరియస్‌

''మా డాక్టరుగారి పేషంట్లు ఒకరిక రు మాట్లాడుకోడానికి ససేమిరా వీల్లేదు. అందుకు మా రూల్సొప్పుకోవు. మీ ర ం మీదే. వాళ్ళ రోగం వాళ్ళదే. మీరు మూ కి రుమాలు కట్టుకుని మాట్లాడకుండా కూర్చోండి. అందరూ మాట్లాడ కుండా బుద్ధిగా కూర్చోండి. పాటలు కూడా బంద్. లేదంటే చిట్టీలు లాగే సుకుని బయటకు పంపుతా'' అన్నాడు కోపంగా.

పాపం. ఆ ఇద్దరు పేషంట్లు బుద్ధిగా నోరు మీద వేలేసుకుని కూర్చున్నారు.

బాబాయ్‌కి కోపం వచ్చేసింది.

''బాబాయ్. వాళ్ళ గొడవెందు గ్గాని, మనం వచ్చిన పని చూస్కొని పోదాం'' అన్నాను బాబాయ్ చెవిలో.

''నువ్వార్రుకోరా..చిట్టీలు పదీ అయిపో యినవన్నాడా. చూడు వచ్చింది ఇద్దరు. వీడు మనకి మస్కా కొడుతున్నాడు. అసలు ఈ డాక్టరు వ్యవహారం అనుమానంగానే ఉంది. ఇంత దూరం అనవసరంగా వచ్చాం. ఈ కాంపౌండరుగాడి పని చెప్తా'' అంటూ లేచాడు బాబాయ్.

కాంపౌండరు కళ్ళలోకి సీరియస్‌గా చూసి నోరు బార్లా తెరిచి ఒకే ఒక ఆవులింత గాండ్రించి తీశాడు.

అంతే!

కాంపౌండరు ఓ చిన్న సైజు ఆవులింత తీసేసి నిద్రలోకెళ్ళిపోయాడు.

జరుగుతోంది చూసి కలయా..నిజమా అంటూ గభాల్న ఆ ఇద్దరు పేషంట్లు సరాసరి మా బాబాయ్ కాళ్ళమీద బోర్లా పడిపో యారు.

''ఎవరు మీరు మీ రూపమేది.. ఏమని పిలి చేది..మిమ్మల్నేమని పిలిచేది'' అంటూ పాట అందుకున్నారు.

మా బాబాయ్ వాళ్ళని లేపి కూర్చోబెట్టి-

''అసలు ఏమిటి మీ సమస్య'' అన్నాడు వీరలెవెల్లో.

''మహాప్రభో. మేం నిద్రపోయి దాదాపు ఆర్నెల్లయింది. తిరగని డాక్టరు లేడు. వాడని మందు లేదు. కళ్ళు మూతలు పడవు. ఇదిగో ఈ డాక్టరు చుట్టూ నెల రోజుల్నుండీ తిరుగు తున్నాము. ఈ కాంపౌండరు మమ్మల్ని వేధిం చుకుని తింటున్నాడు. ఎక్కడి రోగం అక్కడే ఉంది. మరో దిక్కులేక తిరుగుతున్నాం'' అన్నారు చేతులు కట్టుకుని.

''ఏం డాక్టరుగారు బాగా చూడరా..'' అన్నాను.

''ఏం డాక్టరో ఏమో. నెల నుండీ మేమిద్ద రమే పేషంట్లం. ఈరోజు మీరొచ్చారు. ఇప్ప టికే చెరొక అయిదు వేలు సమర్పించుకున్నాం. అందుకే తిరుగుతున్నాం. ఇక మాకు మీరే దిక్కు'' మళ్ళీ మా బాబాయ్ కాళ్ళు వదల కుండా అన్నారు.

పరిస్థితి బోధపడింది. డాక్టరు సంగతి తెలి సిపోయింది.

బాబాయ్ నావంక చూసాడు.

''ఇంక డాక్టరుని చూసే పనేం వుంది? పద పోదాం'' అన్నాను.

వాళ్ళిద్దరూ ఇంకా మా బాబాయ్ కాళ్ళు వదలకపోవడంతో-

''మీకేం భయం లేదంటూ'' అభయమిచ్చే శాడు.

అంతే.

వాళ్ళిద్దరూ మరో పాటందుకున్నారు.

''కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడవెం దుకు..చెప్పలేని గుండెకోత తీర్చుకుందుకు..''


కోరస్‌గా పాడేస్తున్న వాళ్ళిద్దర్నీ కుర్చీల్లో కూర్చోబెట్టి మరోసారి సీరియస్‌గా వాళ్ళ కళ్ళ లోకి తొంగిచూసి... గట్టిగా రెండు ఆవులిం తలు తీశాడు మా బాబాయ్.

వాళ్ళిద్దరూ ఒక్కసారిగా గురకలు తీస్తూ నిద్రలోకి జారిపోయారు మరో ఆర్నెల్ల దాకా లేచేది లేదన్నట్లుగా. సంతృప్తిగా లేచాడు మా బాబాయ్.

ఒక్కసారిగా బయట చప్పుడైంది.

సరిగ్గా కళ్ళంత సైజు కళ్ళజోడు పెట్టుకుని, జులపాల జుత్తుతో టక్ చేసుకున్న వ్యక్తి టక టకా పెద్ద శబ్దం చేసుకుంటూ వచ్చాడు. ముందు మాకేసి సీరియస్‌గాను, తరువాత అనుమానంగా చూసి..మా బాబాయ్‌కి షేక్ హాండిస్తూ ''హలో... ఐయామ్ డాక్టర్ ఢంకా భజావో మైసారావు'' అన్నాడు.

మా బాబాయ్ ఏం మాట్లాడకపోవడంతో చెయ్యి తీసేసుకుని, రూమ్‌లోకెళ్ళబోతూ గుర కలు తీస్తూ ఉన్న ఆ ఇద్దరు పేషంట్లని చూస్తూ అరుపు అరిచి దబ్‌మని గుమ్మం మీద పడిపోయాడు.




బాబాయ్ బాగ్‌తో సహా లేస్తూ-

''పదరా..ఈ డాక్టరు ఎద్రసిచ్చిన వాణ్ణననాలి..ఇక్కడ ఇక పనేం ఉంది గనక..పద'' అన్నాడు.

''బాబాయ్..ఈ ఆవులింతలు ఉన్నంతవరకూ నువ్వో ఓ డాక్టరువై పోయి, నిద్రపట్టని వాళ్ళ కోసం చికి త్సాలయం తెరిస్తే పోద్దేమో'' అన్నాను.

''నేనూ అదే ఆలోచిస్తున్నా'' అన్నాడు బాబాయ్ కూల్‌గా.

*